Mana Telangana Dt 26/05/16.

# మెట్రో పనులు వేగవంతం



మన తెలంగాణ/ సిటీబ్యూరో

మెట్రో రైల్ పనులను సాధ్యమైనంత వేగవంతం చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మెట్రో రైలు కారిడార్ 111 పనులు జరుగుతున్న కంట్రీక్లబ్ నుంచి బేగంపేట, హైటెక్ సిటి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులు మిగతా 10లో...

## మెట్రో పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన పర్యవేక్షించారు. జూన్ 1 నాటికి మెట్రో రైలు పనుల్లో భాగంగా అడ్డంగా ఉన్న భవనాలను కూల్చివేయాలని ఆయన ఆదేశించారు. వీటికి సంబందించిన భవనాల్లో ఉన్నవారిని వెంటనే ఖాళీ చేయించాలని ఆదేశించారు. కృష్ణానగర్ అనుమతుల లేకుండా మెట్లో పిల్లర్స్‌పై వెలిసిన యాడ్స్‌ను వెంటనే తొలింగించాలని అదేశించారు. అంతే కాకుండా మెట్రో పనులకు అడ్డంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను, విద్యుత్ స్థంబాలను వెంటనే తొలగించి వాటిని మరో చోట ఏర్పాటు చేసే చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కుండా మెట్రో పనుల కారణంగా దెబ్బతిన్న రోడ్లను రానున్న వర్షాకాలం దృష్టిలోపెట్టకుని వెంటనే పునర్ నిర్మించాలని ఆయన ఆదేశించారు. అంతే కాకుండా మెట్రో పనులు పూర్తయిన ప్రాంతాల్లో రోడ్లకు అడ్డంగా ఉన్న మెటీరియల్‌ను తీసి వేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రంలో దుర్గం చెరువు పీడీ నాయుడు, మల్లిఖార్జున్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.